Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com
సంపుటి :2 సంచిక: 31 హైదరాబాద్ 22 మంగళవారం, అక్టోబర్ 2024 పేజీలు: 8 రూ.3/-


Vindhya Health Care
Speciality Clinics & Laser Eye Hospital
Is CATARACT Blurring Your Vision ?
VISIT US TODAY!
Surgery Time is 10 Minutes or Less
Book Your Appointment
LANDLINE NO: 040-79636241,
MOBILE : 9160854747
#13-94, 95, BESIDE JAAGRUTHI COLLEGE, MALAKAJGIRI, HYDERABAD.
DR. NAVANEETH SERVEY Cataract and Lasik Surgeon , Medical Retina Specialist
DR. TEJESWINI NESE M.B.B.S . (OSM), M.S.OBG (GANDHI) Gynaecologist, Obstetrician and Fertility Specialist
DR. RAHULKURAGANTI Orthopedic Surgeon

దేశ భద్రత, ప్రజల రక్షణలో
పోలీసుల పాత్ర ఎనలేనిది

రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత

శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు

అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం

మరణించిన పోలీస్ కుటుంబాలకు 2కోట్ల వరకు సాయం

అమరపోలీసులకు నివాళి అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తి దాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణ లో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళు లర్పించారు. అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. అమరులైన పోలీస్ అధికారు లందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళులర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు.

మిగతా 2లో.

సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

చెత్త తరలింపు..విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన

అతిపెద్ద మాపో ప్లాంట్ పనీతిరుపై అధ్యయనం

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్దతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు.

వివరాలు 2లో

గ్రూప్-1 పరీక్షల్లో
జోక్యం చేసుకోలేం

మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ

న్యూఢిల్లీ,అక్టోబర్21(తెలంగాణ వీణ):

తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది.



వివరాలు 2లో

మంత్రి చేయల్సిన పనులేనా ఇవి?

రోడ్డెక్కి ధర్నలు చేయడం సబబేనా

బండి సంజయ్‌పై కడియం ఘాటు విమర్శలు

జనగామ,అక్టోబర్21(తెలంగాణ వీణ):

కేంద్రమంత్రి అన్న ఇంగితం లేకుండా బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపై ధర్నాలు చేయడమేమిటని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడతూ.. బండి సంజయ్ కేంద్రమంత్రి అని మరిచిపోయి సిగ్గు లేకుండా నడిరోడ్లపై దాడులు చేస్తున్నారని.. జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాల్సింది పోయి రోడ్డు మీద కూర్చో

వివరాలు 2లో

మూసీపై పూటకో మాట
మాట్లాడుతున్న సీఎం రేవంత్

మరోమారు విమర్శలు గుప్పించిన హరీశ్ రావు

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌంటర్ ఇచ్చారు. పలు సందర్భాల్లో.. పలు వేదికల్లో మూసీపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను హరీశ్‌రావు గుర్తు చేశారు. మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ. లక్షా 50 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జులై 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సెప్టెంబర్ 6న సీఎం చేతుల మీదుగా విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్‌లోనూ.. రూ. లక్షా 50వేల కోట్లు అంటే సుమారు 18 బిలియన్ల డాలర్లతో ఐదేండ్లలో మూసీ రివర్ ఫ్రంట్ రీడెవలప్‌మెంట్ కొరకు ఖర్చు చేస్తున్నట్లుగా పేర్కొన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

వివరాలు 2 లో

ఆర్థిక ఇబ్బందుల్లో
సమర్థ పనితీరు

ప్రపంచానికి ఆశాకిరణంగా భారత్

'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్21(తెలంగాణ వీణ):

ప్రపంచం మొత్తం కొవిడ్, యుద్దాలు, ఆర్థిక సంక్షోభాలతో ఇబ్బంది పడుతున్న వేళ కూడా మన దేశంలో 'భారత్ శతాబ్ది' గురించి ఆలోచిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ప్రారంభోపన్యాసం చేశారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణంలా కనిపిస్తోందన్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అభివర్ణించారు. 'మా ప్రభుత్వం ఇప్పటికే 125 రోజులు పూర్తి చేసుకొంది. ఈ కాలంలో మా ప్రభుత్వ అనుభవాన్ని మీతో పంచుకుంటాను. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది.

వివరాలు 2లో

మనదేశంలో ఓ మాదరిగా..
వారి దేశంలో మరోమాదిరి

అందుకే దైత్యవేత్తలను కెనడా నుంచి రప్పించాం

కెనడా తీరుపై అసమనం వ్యక్తం చేసిన మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ,అక్టోబర్21(తెలంగాణ వీణ):

వివరాలు 2లో

భారత దౌత్యవేత్తలపై కెనడా ప్రభుత్వ చర్యలతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించిన క్రమంలో..తాజా పరిణామాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరిందని.. అందుకే మన హైకమిషనర్‌తో పాటు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించామని చెప్పారు.

జివో 29 వల్ల బిసిలకు అన్యాయం

గవర్నర్‌కు నివేదించిన ఎమ్మెల్సీ మల్లన్న

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ బీసీ సంఘాలతో కలిసి గవర్నర్ ను కలిశారు.జీవో 29పై ఫిర్యాదు చేశారు. ఈ జీవో వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు.

వివరాలు 2లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

సంపాదకీయం

రాజకీయ పబ్బం కోసం

విమర్శలు !

తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు. అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్నారు. విమర్శలకు హద్దులు ఉండవన్న రీతిలో రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు మీడియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తరవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా ..గత పాపాలను ప్రజలు మరచి పోవాలన్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారంలో ఆరితేరారు. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొంత ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు ను, రేవంత్‌ను అడ్డగోలుగా దోచుకుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికారమంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళ్లు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్నది ప్రజలు మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను,ఖజానాను కొల్లగొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. అప్పులతో కుదేలు చేశారు. జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ..గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్నారు. జర్నలిస్టులంటే అయ్యో అంటూ రాగాలు తీస్తున్నారు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజార్చి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిని నేతలు ఇప్పుడు ప్రజలపై ఎక్కడ లేని ప్రేమను ఒలక బోస్తున్నారు. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాలైనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. ఓటమి ఎందుకు ఎదురైందో తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం ఆత్మవంచన చేసుకోవడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. ఇలాంటి వారిలో పరివర్తన వస్తుందని, రావాలనుకోవడం అమాయకత్వమే అవుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలదన్నట్లు ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. తెలంగాణలోమూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతుబంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్రమంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిష్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరగాలని ఆకాక్షించి గ్రూప్ పరీక్షలు నిర్వహిస్తే వాటిని అడ్డుకోవడం అలవాటు చేసుకున్నారు. రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి. ఇదంతా చూస్తున్న తెలుగు ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకుంటున్నారు. ప్రజలను కలవాల్సిన అవసరం సిఎంకు ఏమిటన్న కెటిఆర్ నిజాలు గ్రహించడం లేదు.హరీష్‌రావు కూడా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. దుష్ట సంప్రదాయాలకు తలపడితే దాని పర్యవసానాలు ఇలాగే ఉంటాయి. మీడియాపై అక్కసు వెళ్లగక్కిన ఇరు రాష్ట్రాల పెద్దలు ఇప్పుడు మీడియాపై ప్రేమ ఒలక బోస్తున్నారు. ఎపిలో ఇప్పుడు పోలీసు కేసులు, వేధింపులు, పత్రికా స్వేచ్ఛ అంటూ జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడం చూస్తే జాలేస్తోంది. అయితే గతంలో అధికారం అడ్డ పెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అవినీతికి తెగించి, ఆర్థిక విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు ఉండాల్సిందే. లేనిపక్షంలో అలాంటి వారిలో లెక్కలేనితనం పెరుగుతుంది. తమకేమీ కాదులే అన్న ధీమా రాజకీయ నేతల్లో రాకూడదు. జవాబుదారీతనం తీసుకుని రావాలి. ఇకపోతే గత పదేళ్లలో తెలంగాణను దోపిడీ చేశారని, కాళేశ్వరంను ఎటిఎంలా వాడుకున్నారని గగ్గోలు పెట్టిన బిజెపి నేతలు కూడా బిఆర్ఎస్ నేతలతో కలసి వంతపాడడం శోచనీయం. ఇద్దరు కేంద్రమంత్రులు తెలంగాణ అభివృద్ధి గురించి కాకుండా ప్రభుత్వం కాళ్లల్లో కట్టెల్లు పెడుతున్నారు. బిఆర్ఎస్ నేతలకు వంత పాడేలా విమర్శల చేస్తున్నారు. నిర్మాణాత్మక పాత్ర పోషించడలో వీరు విఫలం అయ్యారు. నరేంద్రమోడీ పాలనే బ్రహ్మాండంగా ఉందని ప్రచారం చేసుకుంటే సరిపోదు. ప్రజలు ఏమనుకుంటున్నారో ఈ ఇద్దరు కేంద్రమంత్రులు తెలుసుకుంటే మంచిది. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను బిజెపి చర్చించాలి. అలా చేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి.

దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది

మొదటి పేజీ తరువాయి

అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీదల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. ఈరోజు పునాది వేస్తున్నామన్నారు. వచ్చే అకాడమీ నుంచి విద్యా సంస్థ ప్రారంభిస్తామని చెప్పారు. నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. 'పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తాను' అని తెలిపారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు ఇస్తామని.. అలాగే శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇంతే కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యారని.. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిందని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీపడడం లేదని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు.. వాటికి కావాల్సిన సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

ఆర్థిక ఇబ్బందుల్లో

సమర్థ పనితీరు

మొదటి పేజీ తరువాయి

15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. నేను కేవలం 125 రోజుల్లో జరిగిందే చెబుతున్నాను. ఈ కాలంలో భారత్‌లో ప్రపంచం మూడు విషయాలు చర్చించడానికి వచ్చింది. టెలికామ్-డిజిటల్ ఫ్యూచర్‌పై అంతర్జాతీయ అసెంబ్లీ జరిగింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ నిర్వహించారు. గ్లోబల్ సెమీకండెక్టర్ ఎకోసిస్టమ్‌పై సదస్సు జరిగింది. ఇవి భారత్ దిశ.. ప్రపంచం ఆశను తెలియజేస్తున్నాయి. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన సదస్సులో పాల్గొనడానికి వచ్చిన విదేశీ అతిథులను కలుసుకొన్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో యూకే మాజీ ప్రధాని డేవిడ్ కామరూన్, భూటాన్ ప్రధాని దాసో త్సేరింగ్ టోబ్గే, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిత్తల్ తదితరులు పాల్గొననున్నారు.

మనదేశంలో ఓ మాదరిగా..

వారి దేశంలో మరోమాదిరి

మొదటి పేజీ తరువాయి

ఓ జాతీయ వార్తా ఛానెల్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన.. ఆ దేశంతో సంబంధాలను ప్రస్తుతం అంచనా వేయడం కష్టమేనన్నారు. 'పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరింది. అందుకే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవడాన్ని ఎంచుకున్నాం. దౌత్యవేత్తల సంక్షేమం, భద్రతకు సంబంధించి కెనడాలో ఏం జరుగుతుందనే విషయాలను తెలుసుకోవడం కెనడాకు ఇబ్బంది కరంగా మారినట్లు కనిపిస్తోంది. అదే భారత్‌లో.. కెనడా దౌత్యవేత్తలు మాత్రం మన సైన్యం, పోలీసుల సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించడం, నిర్దేశిత పౌరులను కెనడాలో అడ్డుకునేందుకు మాత్రం ఎటువంటి చర్యలుండవు ' అని కెనడా తీరుపై జైశంకర్ మండిపడ్డారు. 'అక్కడా, ఇక్కడా వారి తీరు భిన్నంగా ఉంది. భారత్‌కు చెందిన నేతలు, దౌత్యవేత్తలను మీ పౌరులు బహిరంగంగా బెదిరిస్తున్నారు అని మనం చెబితే.. వాక్ స్వాతంత్ర్యం అంటారు. భారత హైకమిషనర్‌ను బెదిరించినా భావ ప్రకటనా స్వేచ్ఛ కింద పరిగణించాలని అంటున్నారు. అదే భారత్‌లోని కెనడా దౌత్యవేత్త సౌత్‌బ్లాక్ నుంచి కోపంతో బయటకు వచ్చారని ఓ భారత జర్నలిస్టు పేర్కొంటే మాత్రం.. విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. వారి దేశంలో ఒక మాదిరిగా వ్యవహరిస్తాం. విదేశాల్లో అవి మీకు వర్తించవు అని అంటున్నారు. ఇదీ మారుతున్న ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులు' అని కెనడాను ఉద్దేశిస్తూ భారత విదేశాంగ మంత్రి చురకలు అంటించారు. 1945 తర్వాత ప్రపంచంపై పాశ్చాత్య దేశాల ప్రభావం ఎక్కువగా ఉండేదన్న జైశంకర్.. గడిచిన 20-25 ఏళ్లలో పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. పాశ్చాత్యేతర దేశాల వాటా, భాగస్వామ్యం, ప్రభావం పెరిగిందని.. ఈ నేపథ్యంలో వివాదాలు, ఘర్షణలు, వాదనలు సహజమేనన్నారు. ఈ క్రమంలో కొన్ని దేశాల మధ్య సంబంధాలు అంత సాఫీగా ఉండవని విదేశాంగ మంత్రి అంచనా వేశారు.

మంత్రి చేయల్సిన పనులేనా ఇవి?

మొదటి పేజీ తరువాయి

అధికారం కోసం పోటీపడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్నారని అన్న ఎమ్మెల్యే.. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఏడు లక్షల కోట్ల అప్పులలో రాష్ట్రం ఉందన్నారు. వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలకు మిగులుబాటు లేదని.. సర్దుబాటు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి మనందరం సపోర్టుగా నిలవాలన్నారు. ఆయన ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలు నమ్మితే నష్టపోతామన్నారు. బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఐదేండ్లలో కల్వకుంట్ల కుటుంబం దోపిడి చేసిందని ఆరోపించారు. 2014లో కేసీఆర్ కుటుంబం మొత్తం ఆస్తులు ఎంత.. ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు ఎంత.. దమ్ముంటే ప్రజల ముందుకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. హరీష్ రావు నిజాయితీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు సిగ్గుందా అంటూ మండిపడ్డారు. జనగామలో ప్రతాపరెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. 10 ఏళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు, కేటీఆర్‌లు.. బీజేపీ పార్టీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్పేట దాడులు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారంగ్రూప్-1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళన లకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వీరి నిరసనకు బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు.

జీవో 29 వల్ల

బిసిలకు అన్యాయం

మొదటి పేజీ తరువాయి

జీవో 29 ప్రకారం పరీక్షలు నిర్వహించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ పరీక్షలు ముందుకు వెళ్లేవి కాదని స్పష్టం చేశారు. దీనికి ఖచ్చితంగా అడ్డుకట్ట పడుతుందన్నారు. ఇబిసి రిజర్వేషన్లు అక్రమం అని.. గవర్నర్‌కు నివేదించామని మా నాయకడు రాహుల్ గాంధీ కులాలవారీగా జనాభాను బట్టి అవకాశాలు కల్పిస్తామని ఇప్పటికే ప్రకటించారన్నారు. ఖచ్చితంగా బీసీల రిజర్వేషన్లు, బీసీల హక్కులను కాలరాయడానికి ఎవరు ప్రయత్నించినా అది మా పార్టీ అయినా సరే వదిలి పెట్టబోమని ఆయన హెచ్చరించారు.తీన్మార్ మల్లన్న ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఆయన ఎప్పుడూ పార్టీ పాలసీని పట్టించుకోవడం లేదు. తన సొంత అభిప్రాయాల మేరకే రాజకీయం చేస్తున్నారు.తాజాగా జీవో 29 విషయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అంతా ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తోంది. ఈ జీవో వల్ల ఎవరికీ అన్యాయం జరగదని పైగా.. బడుగు, బలహీన వర్గాలకే మేలు అని వాదిస్తున్నారు. కానీ తీన్మార్ మల్లన్న మాత్రం .. ఈ జీవో వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని.. ఓ వర్గం వారికి ఉద్యోగాలు కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపిస్తున్నారని ఆరోపిస్తూ సొంత పార్టీ పై బీసీ సంఘాలతో కలిసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది.

సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

మొదటి పేజీ తరువాయి

మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగరపాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాపో ప్లాంట్ పనితీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లింది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు. సియోల్‌లో సుమారు 10వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి నగరంలోని నాలుగు వైపులకు తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 8వేల మెట్రిక్ టన్నులు సేకరించి ఒకే వైపునకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరం చుట్టూ నాలుగు ప్రదేశాలను గుర్తించినట్లు వివరించారు. నగరంలోని చెత్తను నాలుగు వైపులకు పంపించడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీ నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియోల్‌లో చెయోంగ్ గయ్ చియోన్ నదిని ఆయన పరిశీలించారు.

గ్రూప్-1 పరీక్షల్లో

జోక్యం చేసుకోలేం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. దీంతో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసింది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే బండారి

తెలంగాణ వీణ, కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని త్యాగ రాయనగర్ లో రూ. 30 లక్షల నిధులతో చేపట్టే భూగర్భ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో నెలకొన్న సమస్యలన్ని పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

తెలంగాణవీణ, కాప్రా

కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ కి చెందిన కుంచం నర్సయ్య కుమారుడు కుంచం గీత కృష్ణ ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మల్ లో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి సోమవారం తన స్వంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు రూ. 29 వేల రూపాయల చెక్కు విద్యార్థి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులుబద్రిద్దిన్ ,ఇంద్రయ్య , బంక వెంకటేష్ , శ్రీకాంత్ గౌడ్ , ప్రసాద్ ,మధు , గౌస్ లు పాల్గొన్నారు.

కాప్రా సాయిబబా నగర్ నివాసి కె. గీతక్రిష్ణ ప్రతిష్ఠాత్మకమైన NEET ఎంట్రన్స్ టెస్ట్ లో
ర్యాంకు సాధించి BLR విద్యా దీవెనకు ఎంపిక అయిన సందర్భంగా మొదటి సంవత్సరం
ఫీజు చెక్కు ఇవ్వడానికి విచ్చేయుచున్న ఉప్పల్ శాసనసభ్యులు...
కాప్రా డివిజన్ BRS

స్మశాన వాటికలో సదుపాయాలు కల్పించాలి-జంపన ప్రతాప్

తెలంగాణ వీణ / కంటోన్మెంట్

దీపావళి సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ వార్డుల్లో ఉన్న గ్రేవీ యార్డు లో హిందువులు చనిపోయిన ఆప్తుల సమాధులవద్ద పూజలు చేయడం ఆనవాయితీ అని బోర్డు శానిటేషన్ విభాగం అధికారులు సదుపాయాలు కల్పించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కోరారు. చిన్నతోకట్ట లోని హిందూ స్మశాన వాటిక కంటోన్మెంట్ లోనే అతి పెద్దదని నాలుగు వార్డుల కు చెందిన ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. పదేళ్ల క్రితం రోడ్డు మంజూరు జరిగినా ఇప్పటి వరకు వేయలేదని అన్నారు. స్మశాన వాటికలో ముళ్లపొదలు. పిచ్చి చెట్లు మొలిచాయని, ఇటీవల కొందరు పశువులను కట్టేస్తున్నారని అన్నారు. బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ దృష్టి సారించి పారిశ్యుధ్య సిబ్బందిని నియమించి స్మశాన వాటికలో సదుపాయాలు కల్పించాలని జంపన కోరారు.

గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్

నలుగురు నక్సల్స్ హతం

నాగపూర్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో సోమవారంనాడు ఎన్‌కౌంటర్ చోటుసుకుంది. పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగు నక్సలైట్లు హతమయ్యారు. ఒక పోలీసు గాయపడ్డాడు. భమ్రాగఢ్ తహసిల్‌లోని కొప్రి అడవుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు అధికారులు తెలిపారు. గడ్చిరోలి పోలీస్ సీ60 కమెండో టీమ్, సీఆర్‌పీఎఫ్ బృందం సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. కొప్రి అడవుల్లో నక్సలైట్లు సంచరిస్తున్నట్టు పోలీసులకు ఇంటెలిజెన్స్ సమాచారం రావడంతో సుమారు 60 మంది పోలీసు బలగాలు ఈ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నాయి. ఈ క్రమంలోనే ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కాగా, గడ్చిరోలి జిల్లాలో నక్సలైట్ల జంట లొంగిపోయినట్టు అధికారులు తెలిపారు. వీరిపై రూ.8 లక్షల రివార్డు కూడా ఉంది. లొంగిపోయిన నక్సలైట్లను ఆసిన్ రాజారామ్ కుమార్ (37) అలియాస్ అనిల్, అతని భర్య అంజు (28) అలియాస్ సోనియాగా గుర్తించారు. అనిల్ ఒడిశాలో మావోయిస్ట్ ప్రెస్ టీమ్ ఏరియా కమిటీ సభ్యుడిగా ఉన్నాడు. హర్యానాకు చెందిన ఆయన నకిలీ ఐడెంటిటీతో హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా సమీపంలో ఉంటున్నాడు. ఇదే ప్రెస్ టీమ్ సభ్యురాలిగా ఉన్న జలే కూడా హిమాచల్‌లోనే ఉంటోంది. వీరిద్దరూ సీఆర్‌పీఎఫ్ అధికారుల సమక్షంలో గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు.

దీక్ష విరమించిన పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్

లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా తదితర అంశాలపై చర్చ

నేరుగా కలిసి సమస్యలు తెలుసుకున్న హోంశాఖ అధికారులు

న్యూఢిల్లీ,అక్టోబర్21(తెలంగాణ వీణ):

పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ , ఆయన అనుచరులు నిరాహార దీక్షను విరమించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్లపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు ఆయన్ను కలిసి తమ ప్రతిపాదనలు ఉంచారు. అనంతరం ఆయనకు నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు. డిసెంబర్ 3న లేహ్ ఎపెక్స్ బాడీ, కార్గిల్ డెమోక్రటిక్ అలయెన్స్ (కేడీఏ) ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు కేంద్ర హోంశాఖ అంగీకరించడంపై వాంగ్‌చుక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ అధికారులు, లద్దాఖ్ జాయింట్ సెక్రటరీ వచ్చి డిసెంబర్ 3న చర్చలకు సంబంధించిన లేఖ అందజేశారు. ఇదివరకు నిలిచిపోయిన చర్చలు డిసెంబర్ 3న కొనసాగుతాయి. మా ప్రధాన డిమాండ్ నెరవేరింది. ఇరువర్గాల నుంచి నిజాయతీగా, సానుకూలంగా చర్చలు జరుగుతాయని భావిస్తున్నాం'అని ఆశాభావం వ్యక్తం చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో లేహ్ ఎపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమోక్రటిక్ అలయెన్స్ (కేడీఏ) నేతృత్వంలో గత నెల 1న లేహ్ నుంచి సోనమ్ వాంగ్‌చుక్ 'దిల్లీ చలో' పాదయాత్రను చేపట్టారు. దీంతో పోలీసులు దిల్లీ సరిహద్దుల్లోనే అడ్డుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జంతర్ మంతర్‌వద్ద దీక్ష కోసం వారు అనుమతి కోరగా పోలీసులు నిరాకరించడంతో.. ప్రత్యామ్నాయం లేక చివరకు తాను బస చేసిన లద్దాఖ్ భవన్ వద్దే అక్టోబర్ 6న దాదాపు 18మందితో కలిసి నిరాహార దీక్షకు దిగారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేరిస్తే స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది.

కారు,బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి

మహబూబాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, బైక్ ఢీ కొన్న ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మహబూబాబాద్ మండలం జామాండ్లపల్లి శివారు ఫారెస్ట్ అర్బన్ పార్క్ వద్ద చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కెసిఆర్ అప్పులకు నెలకు 6వేల కోట్ల వడ్డీ

నిజామాబాద్ పర్యటనలో మంత్రి జూపల్లి వ్యాఖ్య

నిజామాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణపై చేసిన అప్పులకు నెలకు రూ. 6వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వడ్డీలు ఎంత భారం అయినప్పటికీ తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని స్పష్టం చేశారు. నూడ ఛైర్మన్ కేశ వేణు ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ...గ్రూప్-1 పరీక్షల విషయంలో బీఆర్ఎస్ నేతలు విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేశారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పారు. నిజామాబాద్ జిల్లాపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక మక్కువ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 'జిల్లాకు అత్యధికంగా కేటాయించిన నామినేటెడ్ పోస్టులే ఇందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు , సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విష ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవాలి. గడిచిన పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధ్వానంగా మార్చింది. కేసీఆర్ హయాంలో ఏ ఒక్క హామీ అమలు కాలేదు.

అబ్కారి స్టేషన్ లో ద్వీచక్రవాహనాలకు వేలంపాట...

తెలంగాణవీణ, ఘట్కేసర్

అభ్కారి తనికీల్లో భాగంగా పలు కేసుల్లో దొరికిన నాలుగు ద్వీచక్రవాహనాలకు వేలం పాట నిర్వహింస్తున్నట్టు ఘట్కేసర్ అబ్కారి సిఐ రవి తెలిపారు. ఈనెల 22వ తేది మంగళవారం ఉదయం 11 గంటలకు ఘట్ కేసర్ అబ్కారి స్టేషన్ అవరణలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అభ్కారి సూపరింటెండెంట్ అధ్వర్యంలో నాలుగు ద్వీచక్రవాహనాలు హెూండ అక్టివాలకు వేలం పాట జరుగుతుందని ఘట్ కేసర్ సిఐ తెలిపారు. అసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనలని కోరారు. వేలం పాటలో పాల్గొనే వారు రెండు వేల రూపాయల విలువైన డిడితో పాటు ఎద్దైన గుర్తుంపు కార్డు తీసుకుని నేరుగా మందడి సురేందర్రెడ్డి కాలనీ నారపల్లిలోని ఘట్కేసర్ అబ్కారి స్టేషన్ లో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు అబ్కారి సిఐ రవి 8712658736. లేదా ఎస్ఐ 9642377661 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

ములుగు జిల్లాలో పలు అభివృద్ది పనులు

వెంకటాపూర్‌లో కంప్యూటర్ ల్యాబ్‌కు

సీతక్క ప్రారంభం

ములుగు,అక్టోబర్21(తెలంగాణ వీణ):

జిల్లాలో రాష్ట్ర మంత్రి సీతక్క విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత వెంకటాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (సీఎస్ఆర్ నిధులు, మౌరిటెక్ ఐటీ సంస్థ ఆధ్వర్యంలో) ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం గోవిందరావుపేట మండలం చల్వాయి నుంచి బుస్సాపూర్, లక్నవరం సరస్సు వరకు రూ.3.60 కోట్ల నిధులతో రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గోవిందరావుపేట మండల కేంద్రం నుంచి ఎల్బీ నగర్ మీదుగా దుంపల్లిగూడెం వరకు, బాలాజీనగర్ జడ్పీ క్రాస్ రోడ్డు నుంచి సంద్రగూడెం మీదుగా లక్ష్మీపూర్ వరకు, తాతయిపల్లి నుంచి పాపయ్యపల్లి మీదుగా మద్దులగూడెం వరకు రహదారి మరమ్మతు పనులను ప్రారంభించారు.

జివో 29 వల్ల బిసిలకు అన్యాయం

గవర్నర్‌కు నివేదించిన ఎమ్మెల్సీ మల్లన్న

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ బీసీ సంఘాలతో కలిసి గవర్నర్ ను కలిశారు.జీవో 29పై ఫిర్యాదు చేశారు. ఈ జీవో వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జీవో 29 ప్రకారం పరీక్షలు నిర్వహించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ పరీక్షలు ముందుకు వెళ్లేవి కాదని స్పష్టం చేశారు. దీనికి ఖచ్చితంగా అడ్డుకట్ట పడుతుందన్నారు. ఇబిసి రిజర్వేషన్లు అక్రమం అని.. గవర్నర్‌కు నివేదించామని మా నాయకడు రాహుల్ గాంధీ కులాలవారీగా జనాభాను బట్టి అవకాశాలు కల్పిస్తామని ఇప్పటికే ప్రకటించారన్నారు. ఖచ్చితంగా బీసీల రిజర్వేషన్లు, బీసీల హక్కులను కాలరాయడానికి ఎవరు ప్రయత్నించినా అది మా పార్టీ అయినా సరే వదిలి పెట్టబోమని ఆయన హెచ్చరించారు.తీన్మార్ మల్లన్న ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఆయన ఎప్పుడూ పార్టీ పాలసీని పట్టించుకోవడం లేదు. తన సొంత అభిప్రాయాల మేరకే రాజకీయం చేస్తున్నారు.తాజాగా జీవో 29 విషయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అంతా ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తోంది. ఈ జీవో వల్ల ఎవరికీ అన్యాయం జరగదని పైగా.. బడుగు, బలహీన వర్గాలకే మేలు అని వాదిస్తున్నారు. కానీ తీన్మార్ మల్లన్న మాత్రం .. ఈ జీవో వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని.. ఓ వర్గం వారికి ఉద్యోగాలు కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపిస్తున్నారని ఆరోపిస్తూ సొంత పార్టీ పై బీసీ సంఘాలతో కలిసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది.

తిరుమల లడ్డూలో కల్తీపై పవన్ వ్యాఖ్యలు

సిటీ సివిల్ కోర్టులో పిటిషన్..పవన్‌కు నోటీసులు

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

తిరుమల శ్రీవారి లడ్డూలో ఉపయోగించే కల్తీ నెయ్యి అంశం ఇంకా కాకరేపుతూనే ఉంది. పంది కొవ్వు ఉపయోగించారని తెలిసి శ్రీవారి భక్తులు ఆందోళనకు గురయ్యారు. తిరుపతి లడ్డూపై రాజకీయ నేతలు, పలువురు ప్రముఖులు కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా స్పందించారు. గత పాలక మండలి కల్తీ నెయ్యి ఉపయోగించిందని ఆరోపించారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చాలా మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఇదే అంశంపై హైదరాబాద్‌కు చెందిన అడ్వకేట్ ఇమ్మనేని రామారావు సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.భక్తులకే కాదు.. అయోధ్యలో రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి కూడా తిరుపతి లడ్డూ పంపించారని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పవన్ చేసిన కామెంట్లతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి. తిరుమల లడ్డూ తయారీ కోసం జంతువులు కొవ్వు కలిపారని అనడం దారుణం. ఆ ఆరోపణలకు సంబంధించి ఫొటోలు, వీడియోలను కోర్టు ముందు ఉంచాం. లడ్డూ గురించి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రసారం చేసిన యూట్యూబ్ చానెళ్ల నుంచి ఆ కామెంట్లను తొలగించాలి అని' పిటిషనర్ సిటీ సివిల్ కోర్టులో వేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తిరుమల లడ్డూకు సంబంధించి ఇమ్మనేని రామారావు వేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారణకు స్వీకరించింది. వచ్చే నెల 22వ తేదీన కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలని సమన్లు జారీచేసింది.

CMC Aesthetics Clinic
Hydrafacial BB Glow Sessions
Microblading Eyebrow Permanent Lip Color
PRP Treatment For Hairloss & Dandruff Treatment
HAIR, SKIN, LASER CLINIC & PERMANENT MAKEUP
For MEN & WOMEN
CMC Aesthetics Clinic
9505757987
Plot no . 27 & 28 , near Vignan world one school cybervillage,Kondapur, Hyderabad Pin : 500049

జర్నలిస్టులపై దాడులు,అక్రమ కేసులను అరికట్టాలి

-జర్నలిస్టు యూసుఫ్ పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి-ఏ డీజీపీకి టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి

తెలంగాణవీణ, హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసుల బనాయింపును వెంటనే అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్,బండి విజయ్ కుమార్, రఘు, కార్యదర్శులు రాజశేఖర్, నవీన్,ఎస్ కే సలీమా, బిక్షపతి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి తదితరులు హైదరాబాదులో ఏడీజీపీని కలిసి వినతి పత్రం సమర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో తమ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు మహ్మద్ యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని ఆరోపించారు. అతనికి సంబంధం లేని ఒక కేసులో ఆయనను ఇరికించారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి అక్రమ కేసు బనాయించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులలో మొన్న రాత్రి జర్నలిస్టు సుదర్శన్ పై దుండగులు దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టారని, సుదర్శన్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో చాలా చోట్ల జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని, మరోవైపు కొందరు పోలీసు అధికారులు కక్ష్యపూరితంగా అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు డీజీపీని కోరారు.

హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం హేయమైన చర్య.....

ప్రజల పక్షాన మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు.

గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్...

తెలంగాణ వీణ గజ్వేల్

ప్రజల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడుతున్న హరీష్ రావు గారి పోరాటాన్ని జీర్ణించుకోలేక దిష్టిబొమ్మ దగ్ధం చేయడం హేయమైన చర్య అని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఏవిధమైన సౌకర్యాలు కల్పించినమో సవివరంగా వివరించిన హరీష్ రావు గారి మీద విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని అన్నారు. నిర్వాసితుల పట్ల గౌరవంతో వ్యవహరించిన హరీష్ రావు గారు ఎల్లప్పుడు మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూనే ఉంటారని అన్నారు. నిన్నటి విలేఖరుల సమావేశంలో కూడా 90% సమస్యలు తీర్చామని ఇంకా మిగిలి ఉన్న సమస్యల్ని ఈ ప్రభుత్వం పరిష్కరించేందుకు చొరవ చూపాలని అడిగారని అన్నారు. మల్లన్న సాగర్ నిర్మాణం సందర్భంగా టెంట్లు వేసి ఉపన్యాసాలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మల్లన్న సాగర్ సమస్యల పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదన్నారు.దమ్ముంటే మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజి తరహాలోనే మూసి బాధితులకు పరిహారం ఇవ్వాలన్న హరీష్ రావు గారి డిమాండ్ ను ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలని అన్నారు. నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని వారి త్యాగం ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం పచ్చబడిందని అన్నారు.ఇటు మల్లన్నసాగర్ తో పాటు కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్వాసితులకు రావాల్సిన మిగిలిన అన్ని ప్యాకేజిలు, ఇంటి స్థలాల సమస్యలపై ఎల్లప్పుడు %ఎతీం% పార్టీ అండగా ఉండి వారి పక్షాన పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మ కాల్చి తమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ప్రాణం ఉన్నంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు..

యాదాద్రి యాదవ సత్రం నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో యాదాద్రి యాదవ సత్రం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కి యాదవ ట్రస్ట్ సభ్యులు ఘనస్వాగతం పలికారు.అనంతరం పూజలో పాల్గొని,ఆ తర్వాత నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి...

మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ

తెలంగాణవీణ, హైదరాబాద్

గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (%జీసూ%) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు %జుజీసూ% పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, %ఎఖజీ% అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

త్వరలో ఉన్నత స్థాయి సమావేశం

-మంత్రి దామోదర రాజనరసింహా

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహ హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

బీజేపి నేత గణేష్ ముదిరాజ్కు సతీ వియోగం

తెలంగాణ వీణ/తార్నాక:

మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్కు సతీ వియోగం కల్గింది. ఈ మేరకు సుక్క అర్చన(45) గత కొంత కాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాదపడుతూ ఏఐజి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుంది. సోమవారం తెల్లవారుజామున హాస్పిటల్లో తుదిశ్వాస విడిచింది. కాగా తార్నాక డివిజన్ లాలాపేట ఇందిరానగర్ లోని గణేష్ ముదిరాజ్ నివాసానికి సుక్క అర్చన పార్థీవ దేహాన్ని తరలించారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, తార్నాక మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతిహరి, సీతాఫల్మండి కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగానీ లక్ష్మీప్రసన్న, వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు అర్చన పార్థీవ దేహం వద్ద శ్రద్ధంజలి ఘటించారు. సుక్క గణేష్ ముదిరాజ్ కుటుంభాన్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు. కుటుంభ సభ్యులు విదేశాల నుంచి రావాల్సి ఉన్న నేపద్యంలో సుక్క అర్చన అంత్యక్రియలు మంగళవారం జరుగనున్నట్లు కుటుంభ సభ్యులు తెలియజేశారు.

బేగంపేట డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం

తెలంగాణవీణ - కూకట్ పల్లి...

బేగంపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో, కమ్యూనిటి హాల్ ను పరిశిలించి న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికులు ఈ కమ్యూనిటి హాల్ ఉపయోగించుకోవాలని తెలిపారు, అనంతరం డివిజన్ లో మిగిలిన పనులు డ్రైనేజీ, మంచినీటి లైన్స్ పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతము చేయాలని జెడ్ సి ని కోరారు. కావలసిన పనులకు నిధుల ప్రణాళిక అంచనాలు, తయారు చేసి అందిచాలని అధికారులకు తెలిపారు ,ఈ కార్యక్రమము లో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తెలంగాణా వీణా హైదారాబాద్

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి సోమవారం గుండారం గ్రామ సొసైటీ లో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి.స్థానిక సొసైటీ చైర్మెన్ దాసరి శ్రీదర్ ల తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి రేషన్ షాపు ద్వారా సన్నపు బియ్యం అందించాలనే కృత నిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో వర్షా కాలం పంట సీజన్ లో సన్న రకం వరి ధాన్యాన్ని అత్యధికంగా సాగు చేయాలని.రైతులను ప్రోత్సహించడానికి క్వింటాలుకు రూ.5 వందల బోనస్ మద్దతు ధర తో పాటు అదనంగా ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఇందుకు రైతులు కూడా స్పందించి. సన్న రకం ధాన్యాన్ని సాగుచేయడం జరిగిందని అందరికీ గిట్టు బాటు అవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సొసైటీ తరుపున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుంద ని.కాబట్టి రైతులందరు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండ,ప్రభుత్వం తరుపు నుండి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.శేఖర్ గౌడ్ వైస్ చైర్మన్ సత్యం రెడ్డి. సి ఈ వో అనంత లక్ష్మి. లింబా రెడ్డి. కోర్వ గంగా దర్ జనార్ధన్ వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు శేఖర్ గౌడ్.జిలానీ. దాసరి ఒడ్డెన్న. తది తరులు పాల్గొన్నారు.

వాటర్ మెన్ లకు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ శిక్షణ కార్యక్రమం.

తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:

యాదగిరిగుట్ట మండలంలోని గ్రామపంచాయతీల సిబ్బంది వాటర్ మెన్ లకు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారిచే శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ ఆర్ డబ్ల్యు ఎస్ వై కృష్ణయ్య, డి ఈ బి పద్మావతి, ఏఈ ప్రజ్ఞ, ఎంపీ ఓ సలీం, గ్రామపంచాయతీల వాటర్ మ్యాన్లు పాల్గొన్నారు.

ఇబ్రహీంపూర్ ప్రధానోపాధ్యాయునికి ఉత్తమ అవార్డు

తెలంగాణ వీణ అక్టోబర్ 21

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు లతాంబరావుకు సోమవారం హైదరాబాదులో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్సలెంట్ టీచర్ అవార్డును ప్రధానం చేశారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆయన కు ఈ అవార్డును ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ టీచర్స్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

WORLD TEACHER'S DAY CELEBRETIONS
TEACHER EXCELLENCE AWARDS 2024
PLANITORIUM, HYDERABAD



TEA - 2024
WORLD TEACHERS DAY
CERTIFICATE
OF APPRECIATION

Present This Certificate To V. LATHAMBAR RAO

TEACHER EXCELLENCE AWARD

ON OCCASION OF WORLD TEACHER'S DAY 5th OCTOBER 2024

SHARADA EDUCATIONAL SOCIETY

FOR THE EXCELLENCE IN TEACHING FOR WELFARE OF THE STUDENT COMMUNITY
AR BIRLA PLANITORIUM, HYDERABAD, TELANGANA STATE.

PASUPULETI NARENDRA SWAMY
In Association with
SKY LIFE FOUNDATION

Dr. PATNAM KAMALA MANOHAR
CHAIRMAN
SHARADA EDUCATIONAL SOCIETY

డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం కృషి

కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ యాదవ్

తెలంగాణ వీణ , మల్కాజ్గిరి.

డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా నని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. సోమవారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఎం జె కాలనీ, శ్రామిక నగర్, గీత నగర్ పార్క్ ప్రాంతాలలో డామేజ్ అయిన రోడ్లు కోసం 24 లక్షల వ్యయంతో పనులను కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత యాదవ మాట్లాడుతూ పలు కాలనీలలో రోడ్లు గుంతల మై ఉండడంతో నిర్మాణం కోసంనిధులు మంజూరైనట్లు తెలిపారు. డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ మధురిమ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, నరేందర్ తో పాటు మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్, ప్రసాద్ చౌదరి, శాంతారావు ,దేవానంద్ సాయిబాబా ,మౌలాలి శ్రీనివాస్ యాదవ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

రాకపోకలకు ఇబ్బందిపడుతున్న సత్యానగర్ వాసులు.

జీహెచ్ఎంసీ మాజీ ఉద్యోగి నిర్వాహకపైం పీఎస్లో ఫిర్యాదు ఇంటి నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపై వదిలేస్తున్న వైనం

తెలంగాణ వీణ/తార్నాక:

తార్నాక మున్సిఫల్ డివిజన్ లాలాపేట సత్యానగర్లో ఓ జీహెచ్ఎంసీ మాజీ ఉద్యోగి అనుమతి లేకుండానే ఇటీవలే ఓ ఇంటి నిర్మాణం చేపట్టారు. పైగా ఇంటి నిర్మాణం కోసం తీసిన ఫిల్లర్ గుంతల్లో నుంచి మట్టి బురదతో కూడిన నీటిని, వ్యర్థాలను రోడ్డుపై యదేచ్ఛగా వదిలేస్తున్నాడు. దీంతో సత్యానగర్ కాలనీ రోడ్డంతా చిత్తడిగా, బురదమయంగా మారింది. గత నాలుగు రోజుల నుంచి ఇదే పరిస్థితి. స్థానికులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా పట్టించుకోకుండా సదరు ఇంటి యజమాని తన పని కానిచ్చేస్తున్నాడు. ఇది భరించలేని సత్యానగర్ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం సాయంత్రం ఆ నిర్మాణ దారున్ని ప్రశ్నించగా దుర్భాషలాడుతూ మీరేమైనా చేసుకోండంటూ దురుసుగా మాట్లాడారు. ఈ విషయమై సత్యానగర్ వాసులు వెంటనే 100 నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో లాలాగూడ పోలీసులు సత్యానగర్కు వెళ్లి సదరు వ్యక్తిని పోలీసు స్టేషనక్కు పిలిపించి మాట్లాడుతున్నారు.

ఈ సందర్భంగా సత్యానగర్ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ బాధ్యతగల జీహెచ్ఎంసీలో పని చేసిన వ్యక్తి ఈ విధంగా అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టడంతో పాటు నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తూ కాలనీ వాసులందరికి ఇబ్బంది కల్గిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలనీ సత్యానగర్ సక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



నత్తనడకన మేడిపల్లి లే ఔట్ అభివృద్ధి పనులు...

60 ఫీట్ల పెండింగ్ రోడ్డు క్లియరెన్స్ తక్షణమే చేపట్టాలి ...

తెలంగాణవీణ, హైదరాబాద్

హెచ్ఎండీఏ మేడిపల్లి లే ఔట్ లో అభివృద్ధి పనులు నత్త నడకన సాగుతున్నాయనీ, లే ఔట్ కు పెండింగ్ లో ఉన్న 60 ఫీట్ల రోడ్డుకు తక్షణమే క్లీయరేన్స్ ఇవ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు హెచ్ఎండీఏ కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారికి ఆనుకొని ఏర్పాటుచేసిన 55 ఎకరాల హెచ్ఎండీఏ మేడిపల్లి లేఅవుట్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయనీ, 18 నెలలు దాటిన అభివృద్ధి పనులలో పురోగతి ఎంత మాత్రం కనిపించడం లేదని అసోసియేషన్ సభ్యులు ఆరోపిస్తున్నారు. . ఇటీవల లే అవుట్ లో రోడ్ల నిర్మాణం కోసం జెసిబి యంత్రాలతో అక్కడక్కడ మట్టి తవ్వకాలు జరుపుతున్నారనీ, పర్చేస్ కమ్ కన్స్ట్రక్షన్ కంద ప్లాట్ల యజమానులు బ్యాంకుల నుంచి రుణాలు పొంది నెలలు గడుస్తున్నాయనీ, నిర్ణత గడువులో ఇళ్ల నిర్మాణము పూర్తి చేయాల్సి ఉండగా, బ్యాంకర్ల హెచ్చరికలతో ప్లాట్ యజమానులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. అయితే కొంతమంది ప్లాట్ల యజమానులు హడావిడిగా ఇళ్ల నిర్మాణం చేస్తున్నారనీ, హెచ్ఎండిఏ నియమ నిబంధనలపై కనీస అవగాహన లేక అడ్డగోలుగా నిబంధనలకు విరుద్ధంగా జరిపే నిర్మాణాలతో కాలనీ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణాలు జరుపుతున్న ఫ్లాట్ల యజమానులు ఇష్టానుసారంగా డివియేషన్ అవుతున్నారని ఆరోపిస్తూ పక్క ప్లాట్ల యజమానులకు గొడవలకు దిగుతున్న సంఘటనలు చొటుచేసుకుంటున్నాయనీ వెంటనే హెచ్ఎండిఏ కమిషనర్ స్పందించి ఇక్కడి లేవుట్ పనులను వెంటనే పూర్తి చేయాలని హెచ్ఎండిఏ కాలనీ మేడిపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి ఎంపల్లి పద్మారెడ్డి కోరారు.

దళిత యువకుడు, వాలంటీర్ దుర్గాప్రసాద్ హత్య కేసు

పోలీసుల అదుపులో మాజీ మంత్రి పినిపె విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్

రాజమహేంద్రవరం,అక్టోబర్21(తెలంగాణ వీణ):

దళిత యువకుడు, వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ హత్య కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి పినిపె విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్‌ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడులోని మధురైలో అతడిని అదుపులోకి తీసుకుని అక్కడి న్యాయమూర్తి ముందు హాజరుపరిచినట్లు సమాచారం. ట్రాన్సిట్ వారెంట్‌పై ఏపీకి తీసుకొచ్చేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. శ్రీకాంత్ అరెస్ట్‌ను రాష్ట్ర పోలీసు అధికారులు నిర్ధరించాల్సి ఉంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లిలో రెండేళ్ల క్రితం జరిగిన దళిత యువకుడి హత్య కేసులో పినిపె శ్రీకాంత్‌ను పోలీసులు ప్రధాన నిందితుడిగా గుర్తించినట్లు సమాచారం. కోనసీమ అల్లర్ల సమయంలో అయినవిల్లికి చెందిన వాలంటీరు దుర్గాప్రసాద్‌ను 2022 జూన్ 6న హత్య చేయించినట్లు నిర్ధరణకు వచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఉప్పలగుప్తం మండలానికి చెందిన నిందితుడు, వైకాపా సోషల్ మీడియా కన్వీనర్, మృతుడికి స్నేహితుడైన వడ్డి ధర్మేశ్‌ను పోలీసులు విచారించారు. అతడిని ఈ నెల 18న అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో మరో నలుగురు నిందితులతోపాటు పినిపె శ్రీకాంత్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే మదురైలో శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ నెల 18న ధర్మేశ్‌ను విచారించి, వివరాలు సేకరించినట్లు తెలిసింది. అతడు.. మృతుడు దుర్గాప్రసాద్, శ్రీకాంత్‌లకు సన్నిహితంగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేవారని పోలీసులు నిర్ధరణకు వచ్చారు. దుర్గాప్రసాద్‌ను హత్య చేయించేందుకు నిర్ణయించిన శ్రీకాంత్.. ధర్మేశ్ సహాయం కోరి, మరో నలుగురికి ఆ బాధ్యత అప్పగించినట్లు విచారణలో గుర్తించినట్లు తెలుస్తోంది. హత్యకు స్థానికంగా ఓ ప్రముఖ లాడ్జిలో పథక రచన చేసినట్లు సమాచారం. దుర్గాప్రసాద్‌ను ధర్మేశ్ కోటిపల్లి రేవు వద్దకు ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లగా, వెనుక కారులో నలుగురు అనుసరించారు. రేవు వద్ద ఓ వ్యక్తి పడవలో లోపలకు తీసుకెళ్లగా, కారులో వచ్చిన వారిలో ముగ్గురు దుర్గాప్రసాద్ మెడకు తాడు బిగించి, హత్య చేశారని నిందితుడు ధర్మేశ్ చెప్పినట్లు సమాచారం. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు తొలుత మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. కొన్నాళ్లకు మృతదేహం లభించడం, పోస్టుమార్టంలో హత్య చేసినట్లు నిర్ధరణ అయింది.

కాపు వధూ-వరులకు SWAYAMVARAM
on 15th December 2024
Time: 10 am - 4 pm
FREE Registration
Vedika: KAMALANAGAR WELFARE OFFICE, ECIL, HYDERABAD - 500 062
భవాని వివాహ వేదిక
Find your Perfect Life Partner with us
bhavanimatrimony.com
☎: 9704656103, :9533608887

దీపావళికి ఎలక్ట్రిక్ వాహనం తీసుకునే సువర్ణ అవకాశం...
గొప్ప అవకాశం
ADMS e Bikes
Part time - Full time
చేంజ్ పెట్రోల్ టు ఎలక్ట్రిక్
CHANGE YOUR BIKE... CHANGE YOUR LIFE
కేవలం 10 రూ॥ ల కరెంట్ కర్చుతో 100 కిలోమీటర్లు ప్రయాణించండి
బండి మారిస్తే బతుకు మారుతుంది
విద్యుత్ వాహనాలు వాడుదాం ..
పర్యావరణాన్ని రక్షిద్దాం ...
రండి కలిసి సంపాదించుకుందాం..
ప్రతిరోజు 5 వేల నుండి 50 వేల వరకు సంపాదించవచ్చు
Non Registered Vehicles
TTX BOXER SATHI MARVEL MANTRA LEGEND
Registered Vehicles
GTR EVA BRAVO RACER DB RAME
15,000/- బండి బుకింగ్ చేసుకుంటే కంపెని వారు ఐడి ఇస్తుంది
బిజినెస్ విధానము :
1 రెఫర్ చేయడం ద్వారా ఇన్‌కం ఉంటుంది.
2 కుడి + ఎడమ కలిపి జతల ద్వారా ఇన్‌కం ఉంటుంది
3 అవార్డ్స్ + రివార్డ్స్ ఇస్తారు.
4 రీ పర్చేస్ ఇన్‌కం ఉంటుంది.
5000+5000+3000
= 13000/-
3000X2 = 6000/-
19,000/-
టీమ్ ద్వారా ఇన్‌కం17+17+3000=51000 ఈ విధంగా 50 వేలు ప్రతిరోజు సంపాదించుకోవచ్చు.
ఈ సంస్థలో వ్యాపారిగా మారి, డబ్బులు సంపాదించుకునే అవకాశం పొందండి.
A Life Changing Business Opportunity
కేవలం 15000 లతో
ADMS బుక్ చేసుకొని
For Further Details 8328209811

ఆందోళనకరంగా ఉద్యోగాల కల్పన కొత్తవారికి ఎదురుచూపులు

ఉన్నవారికి తొలగింపులు

ముంబై,అక్టోబర్21(తెలంగాణ వీణ):

దేశంలో ఐటి ఉద్యోగాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు దిగ్గజ సంస్థలు ఉద్యోగులను ఉన్నపళంగా తొలగించడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్తగా ఉద్యోగాల కల్పన కూడా అంతంతమాత్రంగానే ఉంటోంది. పట్టాలు పుచ్చుకుని బయటకు వస్తున్న వారిలో చాలామంది ఉద్యోగాలు దొరక్క ఆందోళన చెందుతున్నారు. దేశీయ ఐటీ దిగ్గజ సంస్థలు ఆరేడు త్రైమాసికాలుగా వెల్లడిస్తున్న ఆర్థిక ఫలితాల్లో నికర ఉద్యోగుల సంఖ్య తగ్గడమే కానీ, పెరిగింది లేదు. అయితే తాజా జులై-సెప్టెంబరు ఫలితాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా ఉద్యోగుల సంఖ్య పెరగడం, తాజా ఉత్తీర్ణుల ఎంపికలనూ ప్రణాళిక మేరకు చేపడుతున్నామని ఆయా యాజమాన్యాలు ప్రకటించడం.. ఉద్యోగార్థులకు భవిష్యత్తుపై ఆశలు చిగురింప చేశాయనే చెప్పాలి. ఇప్పటివరకు ఫలితాలు ప్రకటించిన 5 కంపెనీలు (టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్‌మహీంద్రా, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ) కలిపి సెప్టెంబరు త్రైమాసికంలోనే నికరంగా 17,500 కొత్త నియామకాలు జరిపాయి. హెచ్‌సీఎల్ టెక్‌లో 780 మంది తగ్గారు. అది కూడా అమెరికా సంయుక్త సంస్థ నుంచి విడిపోవడం వల్లే. తొలి త్రైమాసికంతో పోలిస్తే, ఈ సంస్థలో ఉద్యోగుల క్షీణత గణనీయంగా అదుపులోకి వచ్చింది. కొత్త - భారీ ఆర్డర్లపైనా కంపెనీలు ఆశావహంగా ఉన్నాయి. కృత్రిమమేధ ప్రాజెక్టుల్లోనూ ఆర్డర్లు వస్తున్నట్లు వెల్లడించడం, అధునాతన సాంకేతికతలపై మన నిపుణులకు ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థలు గుర్తించినట్లయ్యింది. కళాశాల ప్రాంగణాల్లో ఎంపిక చేసి, గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన అందరినీ తప్పనిసరిగా చేర్చుకుంటున్నట్లు ఈ సంస్థలన్నీ ప్రకటించాయి.

బ్రెజిల్ అధ్యక్షుడికి తలకు గాయం

బ్రిక్స్ సదస్సుకు దూరం

న్యూఢిల్లీ,అక్టోబర్21(తెలంగాణ వీణ)

:బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా తలకు గాయం కావడంతో బ్రిక్స్ సదస్సు కు వర్చువల్‌గా హాజరుకానున్నారు. శనివారం రాత్రి బాత్రూంలో జారిపడటంతో ఆయన తలకు గాయం అయ్యిందని అధికారులు తెలిపారు. వైద్యుల సూచన మేరకు రష్యాలో జరగనున్న బ్రిక్స్ సదస్సు కార్యక్రమానికి ఆయన నేరుగా హాజరు కాలేకపోతున్నారని.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతారని బ్రెజిల్ అధికారిక కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.మాస్కో అధ్యక్షతన రష్యాలోని కజన్ వేదికగా ఈ నెల 22 నుంచి 24 వరకు 16వ బ్రిక్స్(బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో భారత ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు నిర్వహిస్తారు. మోదీ రష్యా పర్యటన చేపట్టడం ఈ ఏడాదిలో ఇది రెండో సారి.

తిరుమలలో 31న దీపావళి ఆస్థానం

ఏర్పాట్లు చేస్తున్న టిటిడి అధికారులు

తిరుమల,అక్టోబర్21(తెలంగాణ వీణ):

తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 31 న దీపావళి ఆస్థానం జరగనుంది. ఏలా దదీపావళి ఆస్థానం నిర్వహించడం పరిపాటి. దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం నిర్వహించనుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటు చేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ ఆభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది.ఇక, దీపావళి రోజున సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. దీపావళి ఆస్థానం కారణంగా టిటిడి ఆర్జిత సేవలను రద్దు చేసింది. అక్టోబరు 31న తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను అర్చకులు ఏకాంతంగా నిర్వహిస్తారు.

గ్రూప్ -1 పరీక్షలకు బందోబస్తు

విపక్ష బిఆర్ఎస్ నేతల గృహనిర్బంధం

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

గ్రూప్ 1 పరీక్షలు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో విపక్ష బీఆర్ఎస్ నేతలను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్ద పోలీసులు పహారా కాసారు. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, పదుల పోలీసు వాహనాలను ఉంచారు. నందినగర్ ప్రాంతమంతా పోలీసు బలగాలతో నిండిపోయింది.గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయాలని కోరుతున్న అభ్యర్థుల తరపున విపక్షాలు నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. కాసేపట్లో పరీక్ష ప్రారంభం కాబోతున్నందనా.. రాజకీయ నిరసనలు జరగి, పరీక్షలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. కేటీఆర్ తోపాటు బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరుల ఇళ్ల బయట గస్తీ కాస్తున్నారు.

గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ

న్యూఢిల్లీ,అక్టోబర్21(తెలంగాణ వీణ):

తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వ్డుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. దీంతో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసింది. టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా సీసీ టీవీలను పర్యవేక్షించనుంది. పరీక్షల నిర్వహణలో ప్రతి షిఫ్ట్‌లో కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులు జారీచేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

చెత్త తరలింపు..విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన

అతిపెద్ద మాపో ప్లాంట్ పనీతిరుపై అధ్యయనం

హైదరాబాద్,అక్టోబర్21(తెలంగాణ వీణ):

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగరపాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాపో ప్లాంట్ పనితీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లింది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు. సియోల్‌లో సుమారు 10వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి నగరంలోని నాలుగు వైపులకు తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 8వేల మెట్రిక్ టన్నులు సేకరించి ఒకే వైపునకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

환경사랑홍보교육관
I·SEOUL·U

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరం చుట్టూ నాలుగు ప్రదేశాలను గుర్తించినట్లు వివరించారు. నగరంలోని చెత్తను నాలుగు వైపులకు పంపించడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీ నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియోల్‌లో చెయోంగ్ గయ్ చియోన్ నదిని ఆయన పరిశీలించారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

Lion Satyanarayana
Email : infocheckintours@gmail.com
చెక్ ఇన్ ఎయిర్ ట్రావెల్స్
ALL DOMESTIC & INTERNATIONAL AIR TICKETS
★ TOUR PACKAGES ★ MONEY TRANSFER
★ FOREX ★ PASSPORT&VISA
Check-In
AIR TRAVELS
eMail.checkinairtravel@gmail.com, www.checkinairtravels.com
Add: GLOBE ARCADE, FLAT NO-101-B, OPP. ECIL BUSSTAND
ECIL MAIN ROAD, HYDERABAD -62
7569615757, 9618391333, 040 40203141

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
22 మంగళవారం, అక్టోబర్ 2024

మూడేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి వాషింగ్టన్ సుందర్

న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత, పవర్ ఫుల్ ఆల్ రౌండర్ భారత జట్టులో చేరాడు. వాషింగ్టన్ సుందర్‌కు రెండో, మూడో టెస్టు మ్యాచ్‌ల్లో టీమిండియాలో చోటు దక్కింది. పుణెలో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్‌కి ముందు భారత జట్టులో చేరనున్నాడు. వాషింగ్టన్ సుందర్‌తో సహా ఎవరైనా డ్రాప్ అవుతారా లేదా అనేది వెల్లడించలేదు. టీమ్‌లో వాషింగ్టన్ సుందర్ చేరికపై మాత్రమే ఉన్నాయి. న్యూజిలాండ్‌తో జరిగిన బెంగళూరు టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చాలా పేలవంగా ఉండడంతో ఆ జట్టు ఓటమి పాలైంది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌటైంది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులకు ఆలౌటైంది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేసినప్పటికీ న్యూజిలాండ్‌కు పెద్దగా లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా, కివీస్ జట్టు కేవలం 107 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే అందుకుంది. కివీస్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఈ లక్ష్యాన్ని చాలా సులభంగా సాధించారు. టీం ఇండియా ఓటమి తర్వాత ఇప్పుడు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుని వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకుంది. వాషింగ్టన్ సుందర్ ఇంతకుముందు భారత్ తరపున టెస్టులు ఆడాడు. అతని ప్రదర్శన చాలా బాగుంది. అయితే, అతను 2021లో తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. చాలా కాలం తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. ఇప్పుడు వాషింగ్టన్ సుందర్ ప్లేయింగ్ ఎలెవన్ లో చోటు దక్కించుకుంటాడా లేదా అనేది చూడాలి. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత, భారత జట్టు ఖచ్చితంగా రెండో మ్యాచ్‌లో గెలిచి పునరాగమనం చేయాలని కోరుకుంటుంది. మరి రెండో టెస్ట్ ప్లేయింగ్ 11లో ఎవరిని పక్కన పెడతారు, ఎవరికి ఛాన్స ఇస్తారో చూడాలి.

భారత్‌పై విజయమే కప్ గెలవడానికి కారణం

: న్యూజిలాండ్ కెప్టెన్

మహిళల టీ20 వరల్డ్ కప్-2024 ఛాంపియన్స్‌గా న్యూజిలాండ్ అవతరించింది. ఆదివారం దుబాయ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 32 పరుగుల తేడాతో గెలిచి తొలిసారి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది. న్యూజిలాండ్ దేశానికి పురుషుల క్రికెట్ లేదా మహిళల క్రికెట్‌లో ఇదే మొదటి పొట్టి ఫార్మాట్ వరల్డ్ కప్. ఓవరాల్‌గా కివీస్ అమ్మాయిలకు ఇది రెండో ప్రపంచకప్. 2000 వన్డే ప్రపంచకప్‌లో విజేతగా నిలిచింది. అయితే ప్రపంచకప్ గెలవడానికి భారత్‌పై సాధించిన విజయమే కారణమని న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ పేర్కొంది. వరుసగా పది మ్యాచ్‌ల్లో ఓటమిపాలై ప్రపంచకప్‌లో బరిలోకి దిగిన కివీస్ గ్రూప్ దశలో మొదటి మ్యాచ్‌లో టీమిండియాపై 58 పరుగుల తేడాతో విజయం సాధించి ఘనంగా టోర్నీని ఆరంభించింది. మెరుగైన రన్‌రేటుతో సెమీస్ అవకాశాలు మెరుగుపర్చుకుంది. అయితే టీమిండియాపై విజయం తమలో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసి ముందుకు సాగేలా చేసిందని డివైన్ తెలిపింది. "ప్రపంచకప్ అందుకోవడం గొప్ప క్షణం. అయితే ఈ మెగాటోర్నీలో ఒక మంచి సందర్భం లేదా ఒక మ్యాచ్ గురించి చెప్పడం చాలా కష్టం. కానీ టీమిండియాపై విజయం మా ప్రదర్శనలో మలుపుగా చెప్పవచ్చు. దక్షిణాఫ్రికాలో జరిగిన గత ప్రపంచకప్ అనంతరం మేం చేసిన సంపూర్ణ ప్రదర్శన అదే" అని సోఫీ డివైన్ పేర్కొంది. టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కాకముందే ఈ మెగాటోర్నీ అనంతరం కెప్టెన్సీకి గుడ్‌బై చెబుతానని సోఫీ డివైన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే విశ్వవిజేతగా తమ జట్టును నిలబెట్టడంతో తిరిగి సారథి బాధ్యతలు కొనసాగిస్తారా అని అడిగిన ప్రశ్నకు సోఫీ స్పందించింది. తన నిర్ణయంలో ఎలాంటి మార్పులేదని తెలిపింది. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 158 పరుగులు చేసింది. అమేలియా కెర్ (43బీ 38 బంతుల్లో, 4 ఫోర్లు) టాప్ స్కోరర్.బ్రూక్ హాలీడే (38బీ 28 బంతుల్లో, 3 ఫోర్లు), సుజీ బేట్స్ (32బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంలాబా రెండు వికెట్లు, అయబోంగా ఖకా, ట్రయాన్, డిక్లెర్క్, సున్ లుజ్ తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో 20 ఓవర్లలో సౌతాఫ్రికా తొమ్మిది వికెట్లకు 126 పరుగులకు పరిమితమైంది. కెప్టెన్ వోల్వార్ట్ (33బీ 27 బంతుల్లో, 5 ఫోర్లు) పోరాడింది. అయితే దక్షిణాఫ్రికాకు శుభారంభం దక్కింది. వోల్వర్ట్-తజ్మిన్ కలిసి తొలి వికెట్‌కు అర్ధశతక (51) భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. వీరిద్దరు కలిసి పవర్‌ప్లేలో 47 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత ఒత్తిడికి చిత్తయ్యారు. రోజ్‌మేరీ, అమేలియా కెర్ చెరో మూడు వికెట్లు, బ్రూక్ హాలీడే , కార్సన్ తలో వికెట్ తీశారు.

డబుల్ సెంచరీతో చెలరేగిన పుజారా..

భారత టెస్టు బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారా టెస్టు జట్టుకు దూరమైనా అతని ప్రదర్శన ఏ మాత్రం తగ్గలేదు. తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాడు. తాజాగా.. ఆయన ఆడుతున్న రంజీ ట్రోఫీ 2024లో డబుల్ సెంచరీ సాధించాడు. పుజారా ప్రస్తుతం సౌరాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన ఎలైట్ గ్రూప్ %ణ% మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో అతను అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించి జట్టు స్కోరును పెంచాడు. ఛత్తీస్‌గఢ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో పుజారా డబుల్ సెంచరీ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇది అతనికి 18వ డబుల్ సెంచరీ. దీంతో.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో పుజారా నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. 17సార్లు డబుల్ సెంచరీలు చేసిన హెర్బర్ట్ సట్‌క్లిఫ్, మార్క్ రాంప్రకాష్‌లను వెనక్కి నెట్టాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మన్ పేరిట 37 సార్లు ఉంది. మరోవైపు.. ఈ ఇన్నింగ్స్‌తో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 27,000 పరుగుల మైలు రాయిని అందుకున్నాడు.

అబ్దుల్ సమద్‌ను సన్‌రైజర్స్ పక్కనపెట్టాలని చూస్తోందా?

రిటైన్ లిస్ట్‌ను ప్రకటించడానికి ఫ్రాంచైజీలకు మరో పది రోజులు మాత్రమే గడువు. అక్టోబర్ 31వ తేదీలోపు అట్టిపెట్టుకునే ఆటగాళ్ల పూర్తి జాబితాను వెల్లడించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రిటెన్షన్ లిస్ట్‌ను సిద్ధం చేయడంపై ఫ్రాంచైజీలన్నీ తీవ్రంగా పనిచేస్తున్నాయి. బీసీసీఐ ప్రకటించిన నిబంధనల ప్రకారం.. ఆరుగురు ప్లేయర్లను ఓ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకునే వెసులుబాటు ఉంది. గరిష్టంగా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ కల్పించింది. అయితే రిటెన్షన్ పాలసీ ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ రిటైన్ లిస్ట్‌ను దాదాపుగా సిద్ధం చేసింది. హెన్రిచ్ క్లాసెన్, ప్యాట్ కమిన్స్, అభిషేక్ శర్మలను తమ మొదటి మూడు ఎంపికలుగా ఎస్ఆర్‌హెచ్ సీఈవో కావ్య మారన్ ఖరారు చేసిందని సమాచారం. ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డిని కూడా రిటైన్ చేసుకోవాలని సన్‌రైజర్స్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అయితే రిటైన్ జాబితాను ఖరారు చేస్తున్న వేళ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బ్యాటర్ అబ్దుల్ సమద్ రంజీ ట్రోఫీలో ఆల్‌టైమ్ రికార్డులు సాధిస్తున్నాడు. కటక్‌లో ఒడిస్సాతో జరిగిన మ్యాచ్‌లో సమద్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీతో కదం తొక్కాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 117 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లతో 127 పరుగులు చేశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 108 బంతుల్లో 108 పరుగులు సాధించాడు. 5 ఫోర్లు, 6 సిక్సర్లతో ఒడిస్సా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఓ రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో రెండు సెంచరీలు సాధించిన మొదటి జమ్ము కశ్మీర్ ప్లేయర్‌గా అబ్దుల్ సమద్ రికార్డు నెలకొల్పాడు. అంతేగాక ఓ రంజీ మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన మూడో భారత ప్లేయర్‌గా ఘనత సాధించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 15 సిక్సర్లు బాదిన అబ్దుల్ సమద్ కంటే ముందు స్థానాల్లో తన్మయ్ అగర్వాల్ (26 సిక్సర్లు), రిషభ్ పంత్ (21) మాత్రమే ఉన్నారు. అయితే గత సీజన్‌లో నిరాశపరిచిన అబ్దుల్ సమద్‌ను సన్‌రైజర్స్ పక్కనపెట్టాలని స్పష్టంగా నిర్ణయించుకుంది. కానీ అతను సెంచరీలతో సత్తాచాటడంతో కావ్య మారన్ తిరిగి ఆలోచనలో పడింది. అన్‌క్యాపడ్ ప్లేయర్ కింద అతన్ని రూ.4 కోట్లకు తిరిగి రిటైన్ చేసుకోవాలని యోచిస్తోంది. అయితే క్లాసెన్, కమిన్స్, అభిషేక్, నితీశ్, హెడ్‌లకు భారీ మొత్తం వెచ్చించాల్సి వస్తోంది. ఈ స్థితిలో తీసుకోవాలా లేదా విడిచిపెట్టాలా అని కావ్య అయోమయంలో పడింది.

రిటైన్ గురించి అడిగితే..

ధోనీ సమాధానం ఇదే: సీఎస్కే సీఈవో

వచ్చే సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మహేంద్ర సింగ్ ధోనీ అందుబాటులో ఉంటాడా లేదా అనే ఉత్కంఠ అందరిలో కొనసాగుతోంది. రిటైర్మెంట్ తీసుకుని అయిదేళ్లు గడిచిన ఆటగాళ్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్ పరిగణిస్తూ గత నిబంధనను బీసీసీఐ తిరిగి అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ నిర్ణయం సీఎస్కేకు జాక్‌పాట్‌లా తగిలింది. ధోనీని కేవలం రూ.4 కోట్లకే రిటైన్ చేసుకునే అవకాశం చెన్నై ఫ్రాంచైజీకి దక్కింది. "ఓ భారత ప్లేయర్ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ఇలా పరిగణిస్తారు. గత అయిదేళ్ల క్యాలెండ్ ఇయర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో ఏ ఫార్మాట్‌లో అయినా తుదిజట్టులో కూడా చోటు దక్కించుకోని ఆటగాళ్లు, అలాగే ఆ సదరు ప్లేయర్లు బీసీసీఐతో సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా లేకుండా ఉంటే అన్‌క్యాప్డ్‌గా పరిగణిస్తారు. ఇది భారత ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది" అని బీసీసీఐ నిబంధన వెల్లడించింది. ఈ నిబంధనను ఎంఎస్ ధోనీ గురించే బీసీసీఐ తిరిగి తీసుకువచ్చిందని వాదనలు గట్టిగానే వినిపించాయి. మాజీ క్రికెటర్లు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. అయితే అందుబాటులో ఉండటంపై ధోనీ ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదని సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ తెలిపారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వనాథన్ ధోనీ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. "చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ధోనీ ఆడాలని మేం కోరుకుంటున్నాం. కానీ ధోనీ తన అందుబాటు గురించి ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. అక్టోబర్ 31వ తేదీ లోపు చెప్తానని ధోనీ అన్నాడు. అతను ఆటను కొనసాగిస్తాడని ఆశిస్తున్నా" అని చెప్పాడు. గత ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు సీఎస్కే కెప్టెన్సీని ధోనీ వదిలివేసిన సంగతి తెలిసిందే. సారథి బాధ్యతలు రుతురాజ్ గైక్వాడ్‌కు అందించాడు. అయితే ఐపీఎల్ 2024 సీజన్ ముగిసిన వెంటనే ధోనీ ముంబైలో సర్జరీ చేయించుకున్నాడు. కాగా, 43 ఏళ్ల ధోనీ మోకాలి నొప్పితో ఇప్పటికీ కాస్త ఇబ్బంది పడుతున్నాడని తెలుస్తోంది.

చరిత్ర సృష్టించిన రబాడ.. ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డు!

ఢాకా వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడ అరుదైన ఘనతలు సాధించాడు. ముష్ఫికర్ రహీమ్‌ను ఔట్ చేసి టెస్టుల్లో 300 వికెట్ల మార్క్‌ను అందుకున్నాడు. అయితే ఈ క్రమంలో రబాడ ప్రపంచ రికార్డు నమోదు చేశాడు. బంతుల పరంగా సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 300 వికెట్ల సాధించిన బౌలర్‌గా ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు ఈ రికార్డు పాకిస్థాన్ బౌలర్ వకార్ యూనిస్ పేరిట ఉండేది. వకార్ యూనిస్ 12602 బంతుల్లో ఈ ఘనత సాధించగా, రబాడ 11817 బంతుల్లోనే 300 వికెట్లు తీశాడు. ఈ జాబితాలో రబాడ, వకార్ యూనిస్ తర్వాతి స్థానాల్లో డేల్ స్టెయిన్ (సౌతాఫ్రికా- 12605), అలాన్ డొనాల్డ్ (సౌతాఫ్రికా- 13672) ఉన్నారు. కాగా, టెస్టుల్లో 300 వికెట్లు సాధించిన దక్షిణాఫ్రికా మూడో ఫాస్ట్ బౌలర్‌గా రబాడ నిలిచాడు. రబాడ కంటే ముందు స్టెయిన్, డొనాల్డ్ ఈ ఘనత సాధించారు. అయితే మ్యాచ్‌ల పరంగా 300 వికెట్ల మార్క్‌ను రబాడ (65 మ్యాచ్‌లు) కంటే ముందు డేల్ స్టెయిన్ (61), అలాన్ డొనాల్డ్ (63) అందుకున్నారు. ఓవరాల్‌గా సౌతాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు సాధించిన ఆరో బౌలర్‌గా రబాడ రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో 300 వికెట్లను ఇప్పటివరకు 38 మంది సాధించారు. అయితే అందరిలో మెరుగైన స్ట్రైక్‌రేటు రబాడనే సాధించాడు. రబాడ స్ట్రైక్‌రేటు 39.3. అతని తర్వాతి స్థానంలో ఉన్న డేల్ స్టెయిన్ 42.3. అంటే టెస్టుల్లో రబాడ ప్రతి 39 బంతులకు సగటును ఒక్క వికెట్ పడగొడుతున్నాడు. కాగా, రబాడ (2/16)తో పాటు వియాన్ ముల్డర్ (3/22) చెలరేగడంతో బంగ్లాదేశ్ తొలి రోజు ఆటలో లంచ్ విరామానికి 26.1 ఓవర్లలో 60 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
22 మంగళవారం, అక్టోబర్ 2024
సినిమా

CINEMA
ADMIT ONE

సంక్రాంతి సినిమాలపై నాగవంశీ కామెంట్స్

తప్పుగా ప్రసారం చేసారని ఆవేదన

DEVARA
PART

సంక్రాంతికి విడుదల కానున్న సినిమాలపై ఇటీవల నిర్మాత నాగవంశీ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. 'సంక్రాంతికి పోటీ ఉండదు' అని చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఆయన క్లారిటీ ఇచ్చారు. తన కామెంట్స్‌ను కొందరు తప్పుదోవ పట్టించారని అసహనం వ్యక్తం చేశారు. 'సంక్రాంతికి ఆరు సినిమాలు వస్తాయి కదా.. పోటీ ఎక్కువగా ఉంటుందా..? అని అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పాను. ఈసారి అన్ని సినిమాలు రావు. వచ్చినా.. పెద్దగా కాంపిటీషన్ ఉండదు అన్నాను. ఆ కామెంట్‌ను సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారు. 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి వస్తుందని.. ఆ సినిమా మాకు పోటీ కాదని చెప్పినట్లు క్రియేట్ చేశారు. ఇందులో ఏమైనా అర్థముందా?. ఈసారి సంక్రాంతికి ఆరు సినిమాలు రావు.. మూడు వస్తాయి. ఇలా విడుదలవడం ఇండస్ట్రీలో సహజమే. నేను ఇచ్చిన ఈ స్టేట్‌మెంట్‌ను సోషల్ మీడియాలో వాళ్లకు అనుకూలంగా రాసుకున్నారు. ఒక ప్రొడ్యూసర్‌గా నేను మరొకరి సినిమా హిట్ కాకూడదని ఎందుకు కోరుకుంటాను?. తర్వాత నేను కూడా ఆ హీరోతో పనిచేయాల్సి వస్తుంది కదా.. ఈ విషయాన్ని ఎందుకు అర్థం చేసుకోలేరు' అని అసహనం వ్యక్తం చేశారు.రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో ప్రచారంలో భాగంగా ఇటీవల ఇందులోని 'రా మచ్చా.. ' పాటను విడుదల చేశారు. తాజాగా ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించడమే కాకుండా.. గ్లోబల్‌స్థాయిలో మెరుస్తోంది. దక్షిణా కొరియా సింగర్, డ్యాన్స్ కొరియోగ్రాఫర్ పార్క్ మిన్ తన బృందంతో కలిసి ఈ పాటకు స్టెపులేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇది చూసిన వారంతా 'విడుదలకు ముందే ఈ సినిమా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది' అని కామెంట్ చేస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. దీపావళికి దీని టీజర్ వచ్చే అవకాశం ఉంది.

సోషల్ మీడియాలో మంత్రగత్తెల వ్యాఖ్యలు

మహిళల స్వేచ్ఛా స్ఫూర్తి అంటూ కంగనా కామెంట్స్

విలక్షణమైన నటన, వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడు సోషల్ మీడియాలో కంగనా రనౌత్.. హల్ చల్ చేస్తుంటారు. ప్రభాస్ ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకి పరిచయమైనా కంగనా బాలీవుడ్ చిత్రాలతో, పొలిటికల్ కామెంట్స్ తో అందరికి పరిచయమే. ప్రస్తుతం ఆమె నటించి దర్శక నిర్మాతగా వ్యవహరించిన 'ఎమర్జెన్సీ' చిత్రం విడుదలకు సంబంధించిన వివాదం నడుస్తుండగా, ఆమె మరో పోస్ట్ తో వార్తల్లో నిలిచారు. మరో వైపు దీనికి స్టార్ హీరోయిన్ సమంత కూడా మద్దతు తెలిపింది. తాజాగా ఒక సోషల్ మీడియా వినియోగదారుడు 'మంత్రగత్తెలకు భయపడవద్దు.. వారిని కాల్చిన వారికి భయపడండి' అంటూ పోస్ట్ చేయగా అది వైరల్ అయ్యింది. ఈ పోస్ట్ రిప్లైగా కంగనా ఒక పోస్ట్ ని కోట్ చేసింది. 'మంత్రగత్తెలు తమ ఉన్నత స్వభావానికి, అంతర్ దృష్టికి ప్రసిద్ధి. వారు స్వేచ్ఛా స్ఫూర్తితో అనుసంధానించబడిన మహిళలు. లొంగని సంకల్ప శక్తి , హద్దులను ఛేదించాలనే అనియంత్రిత కోరికతో ఉంటారు. రహస్యంగా భయపడే పంజరంలో ఉన్నవారిని శపించబడిన వారిని బెదిరించే విచ్. ప్రతిభావంతులైన వ్యక్తులకు కొన్ని దుష్ట శక్తులు ఉన్నాయని వారిని బూడిద చేయాలని విశ్వసిస్తారు. దుఃఖం చాలా రూపాల్లో ఉంది. అసూయ అనేది అన్నింటికంటే దయనీయమైనది. మీరు అసూయపడాలని లేదా ప్రేరణ పొందాలని ఏదో ఒకటి ఎంచుకోవచ్చు.. కానీ తెలివిగా ఎంపిక చేసుకోండి.. ప్రేరణ పొందాలని ఎంచుకునే వారు తదుపరి ఎంపికల్లో విజయం సాధిస్తారు. పంజరాన్ని విచ్ఛిన్నం చేసి విముక్తి పొందండి. ఇలానే నేనొక మంత్రగత్తె' అని కంగనా రాసుకొచ్చింది. దీనికి హీరోయిన్ సమంత మద్దతు తెలుపుతూ.. తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ప్రకటించింది. ప్రస్తుతం ఆమె నటించి దర్శక నిర్మాతగా వ్యవహరించిన ఎమర్జెన్సీ చిత్రం విడుదలకు సంబంధించిన వివాదం నడుస్తోంది. సెన్సార్ పరంగా ఇబ్బందులు నెలకొన్న విషయం తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో ఒక నిర్ణయానికి రావాలని ముంబై హైకోర్టు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్స్ సర్టిఫికేషన్ ఇటీవల ఆదేశించింది. దీంతో ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా చిక్కులు తొలగలేదని భావి స్తున్నారు.

పెళ్లిపనులతో నటి శోభిత బిజీ

మొదలైన హల్దీ కార్యక్రమం

తెలుగు నటి శోభితా ధూళిపాళ్ల తన పెళ్లి పనులు మొదలుపెట్టింది. టాలీవుడ్ నటుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. సమంతతో విడిపోయిన అనంతరం శోభితాతో ప్రేమలో పడ్డాడు నాగా చైతన్య. రీసెంట్‌గా వీరి ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. నవంబర్‌లో వీరి పెళ్లి జరగనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన పెళ్లికి సంబంధించి ఇప్పటినుంచే పనులు మొదలు పెట్టింది ఈ భామ. తాజాగా తన హల్దీ వేడుక కోసం కుటుంబ సభ్యులతో కలిసి వైజాగ్‌లోని తన ఇంట్లో పసుపు దంచుతున్న ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే పసుపు దంచడం దగ్గరికి వచ్చిందంటే పెళ్లి కూడా త్వరలోనే ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సినిమాల విషయానికి వస్తే.. లవ్ సితార అంటూ రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది శోభితా ధూళిపాళ్ల (÷ూనీశిరతిబిజీ ఆరబ్గీ÷తూజ్గీ÷జీ). ఈ చిత్రం ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. నాగ చైతన్య విషయానికి వస్తే.. ప్రస్తుతం చందూ మొండేటితో తండేల్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుంది.

23న ప్రభాస్ బర్త్‌డే వేడుకలు

భారీ ఏర్పాట్లలో అభిమనా సంఘాలు

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరో ఎవరంటే వెంటనే గుర్తోచ్చేది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. గతేడాది సలార్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఇతడు.. లేటెస్ట్‌గా కల్కి 2898 ఏడీతో మరో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం ఈ రెండు సినిమాలకు సీక్వెల్స్ రానున్నాయి. అయితే సినిమాలతో పాటు ప్రభాస్ మరో మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డే కావడంతో ఇప్పటినుంచే వేడుకలు మొదలుపెట్టారు అభిమానులు. ఇక బర్త్‌డే రోజు అతడు నటించే సినిమాల నుంచి అప్‌డేట్‌లు కూడా రానున్నాయి. ఇదిలావుంటే డార్లింగ్ బర్త్‌డే కానుకగా రాజాసాబ్ నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయబోతు న్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అగ్ర కథానాయకుడు ప్రభాస్ వేదికలపై చాలా తక్కువ మాట్లాడతారు. ఇక ఇంటర్వ్యూలు, టాక్ షోలకు రావడం కూడా అరుదే. అలాంటిది చాలా రోజుల తర్వాత 'సిరివెన్నెల' సీతారామశాస్త్రిని గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న 'నా ఉచ్ఛ్వాసం కవనం ' కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు. 'లిరిక్ దాని అందం. అర్థం. రాసేవాళ్లకు ఉన్న విలువ ఏంటో తెలియజెప్పిన వ్యక్తి 'సిరివెన్నెల' అని కొనియాడారు. ఆదివారం ఉదయం 9గంటలకు ఈటీవీలో ఈ కార్యక్రమం ప్రసారం కానుంది. ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లోనూ స్ట్రీమింగ్ కానుంది.

PRABHAS'S
RAJASAAB
FAN INDIA
GLIMPSE OUT NOW
APRIL 10th 2025

చాలాకాలం తరవాత సలోని సందడి

మట్కా సినిమాతో కమ్ బ్యాక్

రాయే రాయే రాయే రాయే రాయే సలోని జాము రాతిరేలా సందుచూసి జంప్ జిలాని అంటూ కుర్రకారుని ఉర్రుతలు ఊగించిన టాలీవుడ్ భామ సలోనీ చాలా రోజులకు తెరపై కనిపించబోతుంది. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మట్కా. వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం నుంచి తాజాగా సలోని ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రంలో సలోని పద్మ అనే పాత్రలో నటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు పలాస 1978 సినిమా ఫేం కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written